



సమ్మెనుద్దేశించి మాట్లాడుతున్న నిర్మల

ఆడపిల్లను పుట్టనిద్దాం.. చదివిద్దాం

- కలెక్టర్ డాక్టర్ సృజన - ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

'బాలికను పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం' అనే భావనతో బాలికల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. బుధవారం కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సృజన మాట్లాడారు. ఆడపిల్ల అంటే కేవలం బానిసత్వం, బరువుగానే చూస్తున్నారని, అలాంటి మనస్తత్వం నుంచి బయటికి వచ్చే ప్రయత్నాల్లో భాగంగానే జాతీయ బాలిక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 'మన జీవితం ప్రతిరోజూ పోరాటమే. ఏ రోజైతే పోరాటానికి భయపడో, తెలిసి.. తెలియకో వదిలేస్తామో.. ఆరోజు మన అస్తిత్వాన్ని కోల్పోయి భవిష్యత్తు లేని వారవుతామనే విషయాన్ని గుర్తు చేసుకోవాలని బాలికలకు సూచించారు. సమాజంలో భద్రత లేదని, ఆర్థిక భారం కుటుంబం మీద పడుతుందేమో అనే ఆలోచనలతో భ్రూణ హత్యలు చేయిస్తున్నారని తెలిపారు. ఆడపిల్లలకు చిన్నప్పటి నుంచి 'గుడ్ టచ్, బ్యాడ్ టచ్' గురించి వివరించాలని సూచించారు. ఏ చిన్న ఆపాయం వచ్చినా, సహాయం అందించగలిగే స్థాయికి చేర్చాలని కోరారు. అబ్బాయిలతో పాటు అమ్మాయిలు సమానంగా చదువుకొని, ఆర్థికంగా తన కాళ్ల మీద తాను నిలబడితే, ప్రతి అమ్మాయి కుటుంబ బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి మహిళా ఇందుకు నిదర్శనమని చెప్పారు. రానున్న తరాలకు ధైర్యంతో పాటు, పోరాట స్ఫూర్తిని కూడా కలిగించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అమ్మాయిలకు ఏ విధంగా అయితే సెల్ఫ్ రెస్పెక్ట్ నేర్పిస్తారో, అలాగే అబ్బాయిలకు కూడా నేర్పించాలన్నారు. జీవితం మరో అమ్మాయికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని, హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఓటుహక్కు కొన్ని సంవత్సరాలు పోరాడితే వచ్చిందని, జీవించే హక్కు కూడా చాలా సంవత్సరాలు పోరాటం చేస్తేనే వచ్చిందని చెప్పారు. వీటన్నిటినీ గుర్తుపెట్టుకోకపోతే బాధ్యతారాహిత్యం అవుతుందని తెలిపారు. అనంతరం సీడబ్ల్యూసి చైర్మన్ జుబేదా మాట్లాడారు. ఈ స్టేజ్ మీద ముఖ్య అతిథుల్లో 10 మంది కంటే ఎక్కువ మహిళలే ఉన్నారని, అందులో మరి ముఖ్యంగా కలెక్టర్ మహిళ ఉండడం విశేషమని తెలిపారు. ప్రతి బాలికా 21 ఏళ్ల వయస్సు వచ్చిన తర్వాత వివాహం చేసుకోవాలని, మైనర్లకు వివాహం చేయడం చట్టపరంగా నేరమని చెప్పారు. సెక్సువల్ హెరాస్మెంట్ కమిటీ చైర్పర్సన్ మాధవి శ్యామల మాట్లాడుతూ.. ఆడపిల్లల హక్కుల గురించి చైతన్యం కల్పించడం, బాలిక విద్య ప్రాముఖ్యత, వారి ఆరోగ్యం, పోషణపై అవగాహన పెంచడం వంటివి జాతీయ బాలికల దినోత్సవ ముఖ్య లక్ష్యాలని తెలిపారు. ఇక్కడ ఉన్న ఆడపిల్లలందరూ బాగా చదువుకొని వైద్యులు, కలెక్టర్లు లాంటి ఉన్నత హోదాలో ఉండాలని ఆకాంక్షించారు. దిశ డీఎస్పీ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... సమాజంలో మహిళలకు రోజూ ఏదో ఒక సంఘటనలు జరుగుతున్నాయని, అలాంటి తరుణంలో దిశ తరఫున ఇక్కడ హాజరైన వారికి కొన్ని సూచనలు ఇచ్చారు. తల్లిదండ్రులు ఎంతసేపు అమ్మాయిలను 'బయటికి వెళ్లొద్దు, తిరగొద్దు' అనే నియమాలు పెట్టడం కాకుండా ఇంట్లో ఉన్న కొడుకుకు అమ్మాయిల పట్ల ఏ విధంగా ప్రవర్తించాలి, ఎటువంటి వారితో స్నేహం చేయాలి, ఏయే అలవాట్లకు దూరంగా ఉండాలనే విషయాలను చెప్పి సక్రమంగా పెంచాలని కోరారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలు అందించారు. అనంతరం 'నేటి ఆడపిల్ల.. రేపటి అమ్మ' అనే బ్రోచర్ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఐసిడిఎస్ పీడీ వెంకటలక్ష్మమ్మ, పిసి పిఎన్డిటి నోడల్ అధికారి డాక్టర్ వై.ప్రవీణ్ కుమార్, డెమో ప్రమీల పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సృజన



బ్రోచర్ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

క్లాప్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించకపోతే

సమ్మె ఉధృతం

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నిర్మల
- 39వ రోజూ క్లాప్ డ్రైవర్ల సమ్మె

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

మున్సిపల్ క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.నిర్మల హెచ్చరించారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట క్లాప్ డ్రైవర్లు చేపట్టిన సమ్మె 39వ రోజుకు చేరింది. సిఐటియు నగర అధ్యక్షులు డి.అబ్దుల్ దేశాయ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా పి.నిర్మల, సిపిఎం నగర కార్యదర్శి రాజశేఖర్, సిఐటియు నగర ఉపాధ్యక్షులు రాజగోపాల్, సిఐటియు ఓల్డ్ సిటీ నగర నాయకులు డి.కుమార్ హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. పెండింగ్లో ఉన్న 12 నెలల జీతాలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని కోరారు. పని భద్రత, వీక్లీ ఆఫ్లు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, అగ్రిమెంట్ ప్రకారం రూ.18,500 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకు కార్మికులు గత 39 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తుంటే అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ పట్టించుకోకపోవడం దుర్మార్గమని విమర్శించారు. కర్నూలు నగరంలో ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోయి గుట్టలు గుట్టలుగా దర్శనమిస్తోందని తెలిపారు. గాలికి చెత్తంతా డ్రెయినేజీ కాలువలో పడి దుర్వాసన వస్తోందని, దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని చెప్పారు. ప్రజల ఆరోగ్యాలపై అధికారులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా క్లాప్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలు, కార్మికులతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలాగే రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. క్లాప్ డ్రైవర్ యూనియన్ (సిఐటియు) నాయకులు రఘుశేఖర్, నరేష్, నవీన్, బాబ్జీ, పరమేష్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బకాయిలను విడుదల చేయాలి

- యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్
- కలెక్టరేట్ ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన సరెండర్ లీవ్తో పాటు ఇతర బకాయిలను వెంటనే విడుదల చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.సురేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన సరెండర్ లీవ్, ఎపిజిఎల్ఐ లోన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ ముందు గాంధీ విగ్రహం సమీపంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటి మాట్లాడారు. గత నాలుగేళ్ల నుంచి ఉద్యోగుల బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులతో ఫ్రెండ్లీగా ఉండి రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాధ్యక్షులు హేమంత్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ జయరాజు, జిల్లా నాయకులు తిమ్మన్న, నరసింహ, నాగరాజు, చంద్రపాల్, బాబు, మోహన్, రాముడు, షఫీ, మద్దిలేటి, నాగేశ్వరరావు, సోమన్న, లక్ష్మన్న పాల్గొన్నారు.



నిరసనను ఉద్దేశించి మాట్లాడుతున్న సురేష్ కుమార్

టిడిపి వైపు గుమ్మనూరు చూపు...

- అజ్ఞాతంలోకి మంత్రి గుమ్మనూరు... - అయోమయంలో జయరామ్ గ్రూపు...

ప్రజాశక్తి-ఆలూరు

వైసిపి అధిష్టానం నిర్ణయంతో షాక్కు గురైన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి జయరామ్ టిడిపి వైపు చూస్తున్నట్లు బాహాటంగానే చర్చ సాగుతోంది. వైసిపి గెలుపు గుర్రాల ఎంపికలో భాగంగా వైసిపి అధిష్టానం మంత్రి గుమ్మనూరు జయరామ్కు ఎంపీ టికెట్ ఇస్తే చిప్పగిరి జడ్పిటిసి విరుపాక్షికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించారు. ఈ నిర్ణయంతో అసంతృప్తికి గురైన మంత్రి జయరామ్ తన గ్రూపుతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. త్వరలో నిర్ణయం ప్రకటిస్తానని చెప్పిన మంత్రి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. అధికారులు, నాయకులు, ఎవరి ఫోన్లకూ స్పందించడం లేదు. బెంగళూరులో ఉంటూ టిడిపి అధిష్టానంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. మొదటి ప్రాధాన్యత ఆలూరు టికెట్ చూడాలని, లేకపోతే గుంతకల్ నుంచైనా బరిలో ఉండేందుకు ఆసక్తిగా ఉన్నారని కొంతమంది పేర్కొంటున్నారు. తనకు టికెట్ దక్కకుండా రాంపురం సోదరులు పావులు కదిపినట్లు, ప్రతిగా అవసరమైతే వారి నియోజకవర్గాల్లో కూడా పోటీ చేసేందుకు వెనుకాడనని అంటున్నట్లు తెలిసింది. మంత్రి గుమ్మనూరు జయరామ్ ఏమీ చెప్పకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోవడంతో ఆయన గ్రూపు గందరగోళానికి గురవుతోంది.



క్రీడలతో మానసికోల్లాసం

- ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

ప్రజాశక్తి - పత్తికొండ

క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి తెలిపారు. బుధవారం పత్తికొండ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో 'ఆడుదాం ఆంధ్ర' పోటీలను ఎమ్మెల్యే శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికి తీయడానికి 'ఆడుదాం ఆంధ్ర' పోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు. క్రీడాకారులు ఆటపోటీల్లో పాల్గొని జిల్లా, రాష్ట్రస్థాయిలో అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఎంపిపి నారాయణ దాసు, ఎంపిడిఒ కవిత, వైసిపి అధికార ప్రతినిధి శ్రీరంగడు, మాజీ సర్పంచి సోమశేఖర్ పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవి



విరసం రాష్ట్ర మహాసభ పోస్టర్ను ఆవిష్కరిస్తున్న నాయకులు

విరసం రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- కర్నూలు కల్చరల్ : ఈ నెల 27, 28వ తేదీలలో విజయవాడ సిద్దార్థ ఆడిటోరియంలో జరిగే విరసం రాష్ట్ర మహాసభల పోస్టర్ను బుధవారం నగరంలోని లలిత కళాసమితిలో ఆవిష్కరించారు. విరసం రాష్ట్ర నాయకులు పాణి, నాగేశ్వరాచారి, సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, కార్యదర్శి జంధ్యాల రఘుబాబు, రాయలసీమ ప్రచురణలు సంపాదకులు ఇనాయతుల్లా, మారుతీ పౌరోహితం, డిటిఎఫ్ రాష్ట్ర నాయకులు రత్నం ఏసేపు సుబ్బరాయుడు, కథాసమయం జి.వెంకటకృష్ణ డా.హరికిషన్, విశ్వనాథరెడ్డి, నంది అవార్డు గ్రహీత మహమ్మద్ మియా, ఇంటలెక్చువల్ ఫోరం నాయకులు యస్డివి అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలో ఇంకా ఓటు హక్కు నమోదు చేసుకోనివారు ఆన్లైన్లో కానీ మొబైల్ యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని 'ఈ ఏడాది ఓటు లాంటిది మరొకటి లేదు–నేను తప్పక ఓటు వేస్తాను' అనే ప్రతిజ్ఞను ప్రతి ఒక్క ఓటరు పూనుకోవాలని పేర్కొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి : వైసిపి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్ : రానున్న ఎన్నికలను జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించాలని వైసిపి కోడుమూరు నియోజవర్గ సమన్వయకర్త కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన, జిల్లా ఎస్పి కృష్ణకాంత్లను కోరారు. బుధవారం వారు జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్, ఎస్పిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించి పలు విషయాలను చర్చించారు. నియోజకవర్గ కేంద్రాల్లో అవసరమైన పోలీస్ బందోబస్తుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్పి వివరించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరు సహకరించాలని కలెక్టర్, ఎస్పీ కోరారు.



కలెక్టర్తో మాట్లాడుతున్న దృశ్యం

యుఇసిడబ్ల్యుయు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

నెల్లూరులో ఈ నెల 28న జరుగుతున్న యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు కోరారు. బుధవారం స్థానిక కార్మిక కర్షక భవన్లో సిఐటియు సీనియర్ నాయకులు రామాంజనేయులు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు చలపతితో కలిసి ఆయన రాష్ట్ర మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని కోరారు. తెలంగాణలో ఇస్తున్న విధంగానే కాంట్రాక్ట్ కార్మికులందరికీ డైరెక్టు వేతనాలు చెల్లించాలన్నారు. విద్యుత్తు సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరినీ సంస్థలో విలీనం చేయాలని కోరారు. షిఫ్ట్ ఆపరేటర్లుగా పని చేస్తున్న వారికి పాత వారితో పాటు సమానంగా కొత్తవారికి కూడా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీటర్ రీడర్స్కు పీస్రేట్ విధానం రద్దు చేసి కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. స్టోర్ హమాలీలను ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. నెల్లూరులో జరిగే రాష్ట్ర మహాసభలో కాంట్రాక్ట్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోసం చర్చ జరిపి ఆందోళన పోరాటాలకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు.



పోస్టర్ను ఆవిష్కరిస్తున్న నాయకులు

స్త్రీలకు సమాన అవకాశాలు కల్పించాలి

- ప్రముఖ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ
-కీర్తన అనాధాశ్రమానికి నిత్యవసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి - కర్నూలు హాస్పటల్

సమాజంలో బాలికల పట్ల ఉన్న వివక్షతను దూరం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని, స్త్రీలకు సమాన అవకాశాలు కల్పించాలని, అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. బుధవారం కర్నూల్ నగరంలోని కీర్తన అనాధ ఆశ్రమానికి జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని నెల రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం అనాధాశ్రమంలో కీర్తన అనే బాలికను డాక్టర్ శంకర్ శర్మ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి గర్భంలో ఉన్న దశ నుండే ఆడపిల్ల పట్ల సమాజంలో వివక్ష నెలకొనడం దురదృష్టకరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు బయటికి వెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొందని వివరించారు. మత్తు పదార్థాల వినియోగం ఎక్కువ కావడంతో బాలికలపై లైంగిక దాడులు కొనసాగుతున్నాయని, వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పురుషులతో సమానంగా స్త్రీలను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. కేరళలో బాలిక విద్యను ప్రోత్సహించడం వల్లే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా దేశంలో నిలిచిపోయిందని వివరించారు. తల్లిదండ్రులు చనిపోయి అనాథలైన వారిని గుర్తించి కీర్తన అనాధాశ్రమం ద్వారా ఆదరిస్తున్న నిర్వాహకుడు విజయ కుమార్ను అభినందించారు.



నిత్యవసర సరుకులు అందజేస్తున్న డాక్టర్ శంకర్ శర్మ

బాలికలు ఉన్నత విద్యనభ్యసించాలి

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

బాలికలు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డ్టార్ వివి.సుబ్రహ్మణ్య కుమార్ పేర్కొన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ, సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగం వారి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి.సుబ్రహ్మణ్య కుమార్ అధ్యక్షత వహించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బాలికలకు విద్య ఆవశ్యకత చాలా అవసరమన్నారు. బాలికల నమోదు శాతం ఉన్నత స్థాయికి వచ్చేటప్పటికి తగ్గిపోతుందని, ప్రజలలో అవగాహన కలుగజేయాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. ఆర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ "బేటి బచావో బేటి పడావో " నినాదం భావన వివరించినారు. ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్. హెచ్. అక్తర్ భాను శాస్త్ర సాంకేతిక రంగాలలో మహిళా సాధికారత గురించి తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దృశ్యం

ప్రభుత్వ కార్యాలయాల వద్ద మరుగుదొడ్లు కరువు

- పనుల నిమిత్తం పత్తికొండకు నిత్యం వందల సంఖ్యలో ప్రజలు రాక
- టాయిలెట్లు లేక అష్టకష్టాలు.. - వృద్ధులు, మహిళలు, చిన్నారుల బాధ వర్ణనాతీతం

ప్రజాశక్తి - పత్తికొండ

పత్తికొండ పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణాల్లో మరుగుదొడ్లు లేకపోవడంతో పనుల నిమిత్తం వచ్చిన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో వద్దనే కాక పట్టణంలో సైతం మరుగుదొడ్లు లేకపోవడంతో వృద్ధులు, విద్యార్థులు, మహిళల కష్టాలు వర్ణనాతీతం. పత్తికొండ, తుగ్గలి, మద్దికెర, వెల్దుర్తి, క్రిష్ణగిరి, ఆలూరు, చిప్పగిరి, హాలహర్వి, దేవనకొండ మండలాలను కలుపుకొని పత్తికొండను నూతన రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేశారు. పత్తికొండ పట్టణంలో ఒకే ప్రాంతంలోనే పోలీస్ స్టేషన్, ట్రెజరీ, కోర్టు, ఎమ్మార్వో, ఆర్డీవో, సబ్ రిజిస్టర్, అగ్రికల్చర్ తదితర ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల నిమిత్తం దాదాపు 8 మండలాల నుంచి ప్రజలు, మహిళలు ప్రతి రోజూ పత్తికొండకు వందల సంఖ్యలో వస్తుంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మరుగుదొడ్లు లేకపోవడంతో కార్యకలాపాల కోసం వచ్చిన ప్రజలు, మహిళలు, వృద్ధులు కనీస కాలకృత్యాలు తీర్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చేసేదేమీ లేక పురుషులు విద్యుత్ నియంత్రికల వద్ద, ముళ్ల పొదలు, పాడుబడ్డ పరిసరాల్లో చాటుగా బహిరంగంగా మూత్రవిసర్జన చేస్తున్నారు. ఈ కారణంగా పరిసర ప్రాంతాలు కలుషితం కావడంతో పాటు దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో స్థానికంగా చుట్టుపక్కల ఉన్న ప్రజలు సైతం దుర్వాసన బారిన పడి అనారోగ్యం పాలవుతున్నారు. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛతపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపుతున్నా క్షేత్రస్థాయిలో అమలు అంతంతమాత్రమే.. పారిశుధ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చెబుతున్న మాటలు, చేతలకు ఎలాంటి పొంతన లేకుండా పోతుందని ప్రజలు వాపోతున్నారు. పత్తికొండ పట్టణంలో సామూహిక మరుగుదొడ్లు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

మహిళల పరిస్థితి వర్ణనాతీతం

ప్రభుత్వ కార్యాలయానికి అవసరాల కోసం వచ్చిన మహిళలు, వృద్ధులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరుగుదొడ్లు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి.

- మహిళ కాంతమ్మ, తుగ్గలి మండలం.


మరుగుదొడ్లు కోసం స్థలం కేటాయించాం



పత్తికొండ పట్టణంలోని మరుగుదొడ్లు లేక మహిళలు, వృద్ధులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న సమస్య మా దృష్టికి వచ్చింది. ఇప్పటికే స్థలం కేటాయించాం. బడ్జెట్ రాగానే మరుగుదొడ్ల పనులు మొదలు పెడతాం.

- కవిత, ఎంపిడిఒ, పత్తికొండ.

మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి



పత్తికొండకు ప్రజలు నిత్యం వందల సంఖ్యలో వస్తూ పోతుంటారు. పత్తికొండ పట్టణంలో, ప్రభుత్వ కార్యాలయాల వద్ద మరుగుదొడ్లు లేకపోవడంతో వృద్ధులు, మహిళలు మూత్ర, మల విసర్జన కోసం పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పత్తికొండ పట్టణంలో మరుగుదొడ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి.

- ఆవాజ్ కమిటీ మండల కార్యదర్శి తాజ్ మహమ్మద్.

ఉన్నతాధికారుల వేధింపులు

- విద్యుత్ ఉద్యోగుల అసహనం

ప్రజాశక్తి - ఆదోని

'ఉన్నతాధికారుల వేధింపులు రోజురోజుకు పెరుగుతున్నాయి. చిన్న సమస్యలను కూడా భూతద్దంలో చూపి షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. హెచ్ఆర్ నిలిపివేయడం, వేతనాల్లో కోత విధించడం వంటి చర్యలకు జిల్లా ఉన్నతాధికారి పాల్పడడం వల్ల స్వేచ్ఛగా విధులు నిర్వర్తించలేని పరిస్థితి ఉంది. అడిషనల్ డిప్యూటీ ఇంజినీర్లకు కూడా జీతాలు నిలిపివేసిన సందర్భాలు ఉన్నాయి' అని విద్యుత్ ఉద్యోగులు పేర్కొంటున్నారు.

లక్ష్యం చేరుకోలేదని షోకాజ్ నోటీసులు

గ్రామాల్లో నెలకొన్న కరువు కారణంగా చాలా మంది ప్రజలు వలస వెళ్లారు. ఇళ్లకు తాళాలు వేసి కుటుంబ సమేతంగా వెళ్లారు. నెలనెలా విద్యుత్ బిల్లుల వసూళ్లలో లక్ష్యం పూర్తి చేయలేదని కొందరు మండల స్థాయి ఉద్యోగులకు విద్యుత్ ఉన్నతాధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఇంక్రిమెంట్లలో కోత విధిస్తామని అధికారులు బెదిరించడంతో ఉద్యోగులు మనస్తాపానికి గురవుతున్నారు. వ్యవసాయ కనెక్షన్ తీసుకున్న రైతు ప్రతినెలా రూ.30 చెల్లించాల్సి ఉంది. నెల వాడిన దానికి ఇంటి కనెక్షన్‌కు బిల్లు చెల్లించాల్సి ఉంది. గ్రామాలు ఖాళీ కావడంతో బిల్లులు వసూలు కాక ఉద్యోగులు శిక్ష (పనిష్మెంట్)కు గురవుతున్నారు. సిబ్బంది పూర్తి స్థాయిలో లేకపోవడంతో అన్ని పనులూ తామే చేయాల్సి ఉందని వాపోతున్నారు. ఆదోని సబ్ డివిజన్‌లో ప్రతి మండలంలోనూ రూ.50 లక్షలు తగ్గకుండా విద్యుత్ బిల్లు వసూలు కావాల్సి ఉంది. ఆదోని అర్బన్‌లో ప్రతినెలా సుమారు రూ.3 కోట్లు వసూలు అవుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీనిపై కరువు ప్రభావం చూపుతోందని పలువురు పేర్కొంటున్నారు.

బడుగులపైనే చర్యలు

ఆదోని డివిజన్‌లో విద్యుత్ శాఖలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఉద్యోగులపైనే ఉన్నతాధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది. సమీక్ష సమావేశాల్లో కూడా వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడుతున్నారని విమర్శలున్నాయి. రూరల్, మండల కేంద్రాల్లో ఉండాలని, లేకపోతే హెచ్ఆర్ నిలిపివేస్తామని ఉన్నతాధికారులు బెదిరిస్తున్నట్లు సమాచారం. వినియోగదారులకు ఎలాంటి సమస్య రాకుండా రాత్రి, పగలు అందుబాటులో ఉంటున్నామని, ఏదో ఒక సాకు చూపి చర్యలకు పాల్పడడం సమంజసం కాదని ఉద్యోగులు వాపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారులు కక్ష సాధింపు ధోరణిని వీడాలని కోరుతున్నారు.

వంద శాతం బిల్లులు వసూలు చేయాలి

- ట్రాన్స్‌కో ఎస్ఇ ఉమాపతి

కక్ష సాధింపు ధోరణి అవలంభించడం లేదని, వంద శాతం బిల్లు వసూలు చేయాలని ఆదేశాలు ఇచ్చామని ట్రాన్స్‌కో సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజినీర్ ఉమాపతి తెలిపారు. పనులు చేయించుకోవాలన్న ఉద్దేశంతోనే కొందరికి హెచ్చరికలు జారీ చేశామే తప్ప ఎవరిపైనా చర్యలు తీసుకోలేదన్నారు. నెలనెలా సమీక్షలు జరుపుతున్నామని, కచ్చితంగా మండల కేంద్రంలోనే ఉండాలని, లేకపోతే హెచ్ఆర్ నిలిపివేస్తామని ఆదేశాలు ఇస్తూనే ఉన్నామని తెలిపారు. సంస్థ పురోగాభివృద్ధికి సమిష్టిగా సహకరించాలన్నారు.



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న నాయకులు

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, యుఇఇయు రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు


ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

విద్యుత్ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జావీద్, ప్రవీణ్ కుమార్, భీమేష్ డిమాండ్ చేశారు బుధవారం పట్టణంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రెండో రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈనెల 28న నెల్లూరు నగరం జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర మహాసభ జయప్రదం చేయాలని కోరారు. 2022 పిఆర్‌సి ప్రకారం అందరికీ కనీస వేతనం ఇవ్వాలని, ముఖ్యమంత్రి హామీ మేరకు కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు నాగన్న, భూపతి రాజు, బాష, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ

ప్రజాశక్తి - పెద్దకడబూరు



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ

కరువు సహాయక చర్యలు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ విమర్శించారు. బుధవారం పెద్దకడబూరులో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వ్యవసాయ కూలీలకు పనులు లేక ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదన్నారు. ఈ ప్రాంత నాయకులు ఎమ్మెల్యే టికెట్ కోసం ఆరాట పడుతున్నారే తప్ప ప్రజల గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. వలసలతో గ్రామాలు మొత్తం ఖాళీ అవుతున్నా నివారించాల్సిన ప్రభుత్వం ఆ వైపుగా చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంలో పెండింగ్‌లో ఉన్న 12 వారాల బిల్లులు నేటికీ చెల్లించకుంటే కూలీలు ఎలా బతకాలని ప్రశ్నించారు. అధికారులు స్పందించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న, నాయకులు హనుమంతు, వెంకటేశులు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

తెర్నేకల్‌లో పేదలకు పట్టాలివ్వాలి

- తహశీల్దార్‌కు వ్యకాస వినతి

ప్రజాశక్తి - దేవనకొండ



వినతిపత్రం అందిస్తున్న వ్యకాస నాయకులు

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో 312 సర్వే నెంబర్‌లో 1996వ సంవత్సరంలో కోటి వరాల పథకం కింద నాటి ప్రభుత్వం పేదలకు పట్టాలు మంజూరు చేసిందని, అదే స్థలంలో జగనన్న కాలనీ ఏర్పాటు చేసి పేదల కడుపు కొట్టడం అన్యాయమని, వెంటనే గతంలో పట్టాలిచ్చిన లబ్ధిదారులకు స్థలాలు మంజూరు చేయాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్, మండల కార్యదర్శి మహబూబ్ బాష డిమాండ్ చేశారు. బుధవారం తహశీల్దార్ వెంకటేష్ నాయక్‌కు వ్యకాస ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టాలు ఉన్న స్థలంలో తిరిగి నూతన పట్టాలివ్వడం ప్రజల మధ్య విభేదాలు పెట్టడమేనని తెలిపారు. జగనన్న కాలనీ శంకుస్థాపనకు రాగా, గ్రామంలోని ఆ స్థలంలో పట్టాలు పొందిన పేదలు అధికారులను అడ్డుకున్నారని చెప్పారు. గతంలో పట్టాలు ఉన్న లబ్ధిదారులకు కూడా న్యాయం చేస్తామని ఆర్‌డిఒ, డీఎస్పీ, సిఐ హామీ మేరకు పట్టాదారులు ఆందోళన విరమించారని తెలిపారు. తిరిగి అదే స్థలంలో గ్రామంలోని కొంతమంది అధికార పార్టీ నాయకులు కొత్త పేర్లు ఎక్కించే ప్రక్రియ చేపడుతున్నారని, ఇది ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. గతంలో ఉన్న లబ్ధిదారులకు అక్కడే నూతనంగా పట్టాలు మంజూరు చేయాలని, అధికారులు ఈ విషయంపై పొరపాటు ధోరణితో వ్యవహరిస్తే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వ్యకాస నాయకులు బజారి, కెపి.రాముడు, యూసుఫ్ బాష, ప్రజా సంఘాల నాయకులు అశోక్, పాండు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రెండో అదనపు న్యాయమూర్తి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని రెండో అదనపు న్యాయమూర్తి (సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్) ఆత్మకూరి వెంకట సాయి శ్రీవల్లి బుధవారం బాధ్యత చేపట్టారు. ఆదోని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనితా బాయి ఆధ్వర్యంలో ఆమెకు స్వాగతం పలికారు. ఆదోని అదనపు జిల్లా న్యాయమూర్తి పిజె.సుధా మాట్లాడుతూ... కొత్తగా వచ్చిన న్యాయమూర్తులకు న్యాయవాదులు సహకరించాలని కోరారు. అనంతరం శ్రీవల్లి మాట్లాడుతూ... బార్ అండ్ బెంచ్ మధ్య సఖ్యత కోసం అందరి సహాయ, సహకారాలు కావాలని చెప్పారు. బార్ అసోసియేషన్ నాయకులు అంజనప్ప, అబ్దుల్ అన్సారి, సవితరాణి, సీనియర్ న్యాయవాదులు అబ్దుల్ రషీద్, మజహర్ ఉల్ హక్, జీవన్ సింగ్, నాగేంద్రయ్య, గిరిధర్, వైఆర్.మల్లికార్జున, బషీర్ అహ్మద్, ఇస్మాయిల్, వెంకటేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న న్యాయమూర్తి



రక్తదానం చేస్తున్న విద్యార్థులు, యువత

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి...

- 'సెయింట్ జాన్స్'లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రక్తదానం చేసి ప్రాణాలను కాపాడవచ్చని సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.వీరన్న, వైస్ ప్రిన్సిపల్ కె.సుధాకర్ తెలిపారు. బుధవారం మండలంలోని సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 'న్యూ లైఫ్ బ్లడ్ బ్యాంక్' సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులు పాల్గొని దాదాపు 100 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. బి ఫార్మసీ ప్రిన్సిపల్ వాగేష్, ఎన్ఎస్ఎస్ పిఒ యు.రఘు పాల్గొన్నారు.

ఆర్‌టిసి పట్ల నమ్మకం పెంచాలి

- డిఎం అహ్మద్ రఫీక్

ప్రజాశక్తి - ఆదోని

ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చి ఆర్‌టిసి పట్ల నమ్మకం పెంచాలని ఆర్‌టిసి డిపో మేనేజర్ ఎమ్‌డి.రఫీక్ అహ్మద్ సూచించారు. ఆదోని ఆర్‌టిసి గ్యారేజ్‌లో అసిస్టెంట్ ఇంజినీర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో బుధవారం డ్రైవర్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడారు. ఆర్‌టిసి అభివృద్ధిలో, ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చడంలో డ్రైవర్స్ పాత్ర కీలకమన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. డ్రైవర్లకు గులాబీ పుష్పమిచ్చి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

అంగన్వాడీల పోరాటం.. కార్మిక వర్గానికే దిక్సూచి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు - అంగన్వాడీల అభినందన సభ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

వీరోచితమైన అంగన్వాడీల పోరాటం కార్మిక లోకానికే దిక్సూచి అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.అంజిబాబు తెలిపారు. 42 రోజులుగా వైసిపి ప్రభుత్వంతో పోరాడి డిమాండ్లను సాధించుకున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు గోవర్ధనమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంజిబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గోవిందు, రాముడు మాట్లాడారు. 42 రోజులుగా ప్రభుత్వం అంగన్వాడీలను చాలా ఇబ్బందులకు గురి చేసిందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు వేసి, ఇతర ప్రభుత్వ సిబ్బందితో వారి విధులను నిర్వర్తింపజేసి, విధులకు హాజరుకాని వారిపై ఉద్యోగాల నుంచి తొలగిస్తామని చెప్పి బెదిరింపులకు పాల్పడిందని చెప్పారు. అంగన్వాడీల పోరాటం చివరకు విజయం సాధించి సమ్మె విరమించినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. సమ్మె సందర్భంగా ఎమ్మిగనూరు ప్రాజెక్టు పరిధిలో సహకరించిన వివిధ రాజకీయ పార్టీలు, వామపక్షాలు, జనసేన, టిడిపి, సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, కెవిపిఎస్, యుటిఎఫ్, ఎస్‌టియు, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, వికలాంగుల సంక్షేమ సంఘం, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమ తోడ్పాటుకు అహర్నిశలు సహకరించిన సిఐటియు నాయకత్వాన్ని సన్మానించారు. విజయోత్సవానికి చిహ్నంగా కేక్ కట్ చేశారు. అనంతరం సోమప్ప సర్కిల్‌లో బాణసంచా కాల్చారు. అంగన్వాడీ యూనియన్ (సిఐటియు) నాయకులు శైలజ, నీరజ, పుష్పవతి, నాగలక్ష్మి, సునీత, గౌసియా, పార్వతి, రాగమ్మ, సుమిత్ర, శంషాద్ భాను, తులసి, అరుణ, నాగేశ్వరమ్మ, రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు, అంగన్వాడీలు

దేవనకొండ : అంగన్వాడీల సమ్మె.. భవిష్యత్తు కార్మిక ఉద్యమాలకు దిక్సూచిగా నిలిచిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.వీరశేఖర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి తెలిపారు. అంగన్వాడీల సమ్మె విజయవంతం కావడంతో బుధవారం సిఐటియు, ఎఐటియుసి ఆధ్వర్యంలో దేవనకొండ బస్టాండ్ కూడలి ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, భారీ ఎత్తున బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు శ్రీదేవి, జ్యోతి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా వీరశేఖర్, మద్దిలేటి శెట్టి హాజరయి మాట్లాడారు. 42 రోజుల పాటు సమ్మెకు సహకరించిన అధికారులకు, పాత్రికేయులకు, వామపక్షాల కూటమికి, గర్భిణులు, బాలింతలు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వామపక్ష కార్మిక సంఘ నాయకులు విజయలక్ష్మి, మాబున్ని, సజీవమ్మ, నరసారావు, యూసుఫ్, అశోక్, బడేసాహెబ్, మహబూబ్ బాష, బజారి, మహబూబ్, రవి, రాయుడు, లక్ష్మణస్వామి, శ్రీరంగడు పాల్గొన్నారు.



దేవనకొండలో కేక్ కట్ చేస్తున్న అంగన్వాడీలు

పలు అభివృద్ధి పనుల పరిశీలన

- నూతనంగా తాగునీటి బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయంలో ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పలు అభివృద్ధి పనులను పరిశీలించి, తాగునీటి బోరును, నియోజకవర్గ స్థాయి క్రీడలను ప్రారంభించారు. బుధవారం స్థానిక పాత ఊరులోని పంచముఖి దర్శన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి బోరును బటన్ నొక్కి నీటిని వదిలారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో 'ఆడుదాం ఆంధ్ర' నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు రాష్ట్రస్థాయిలోనూ రాణించాలని ఆకాంక్షించారు. పంచాయతీ నుంచి రూ.2 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి బోరును ప్రారంభించారు. నియోజకవర్గ స్థాయి 'ఆడుదాం ఆంధ్ర'లో మంత్రాలయం, కోసిగి, పెద్దకడబూరు, కౌతాళం మండలాల్లోని విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను, ఆడుదాం ఆంధ్ర జెండాను ఎగురవేశారు. క్రీడా మైదానంలో క్రీడాకారులతో కబడ్డీ ఆడి ఉత్సాహ పరిచారు. పలు క్రీడా పోటీల్లో గెలుపొందిన ఇద్దరు విద్యార్థులను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం రాఘవేంద్రనగర్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఎఇ గోవిందుకు సూచించారు. వైసిపి పాలనలో చేసిన మంచిని, జరిగిన అభివృద్ధిని గుర్తు పెట్టుకుని రానున్న ఎన్నికల్లో వైసిపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, యువ నాయకులు దశరథ రెడ్డి, సర్పంచి తెల్లబండ్ల భీమయ్య, పెట్రోలు బంక్ శీను, బొంబాయి శివ, మండల ప్రత్యేకాధికారి నారాయణ మూర్తి, క్రీడా ప్రత్యేకాధికారి శ్రీనివాసులు, ఎంపిడిఒ మణిమంజరి, సిఐ ఎరిషావలీ, ఎస్ఐ కిరణ్, ఇఒ నాగరాజు, వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచి హోటల్ పరమేష్, ఎంపిటిసి వెంకటేష్ శెట్టి పాల్గొన్నారు.



కీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

బీసీల పుట్టినిల్లు టిడిపి

- టిడిపి ఇన్‌ఛార్జి తిక్కారెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

బీసీలకు పుట్టినిల్లు టిడిపి అని టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జి పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని శ్రీనరసింహ ఉరుకుంద (ఈరన్న) స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం నాగరాజు స్వామి సేవా సంఘం హాలులో జరిగిన 'జయహో బీసీ' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. టిడిపి ఆవిర్భావం నుంచి బీసీలు పార్టీకి వెన్నెముకలాగా ఉన్నారని, తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పెంచి, బీసీ సబ్ ప్లాన్, ఆదరణ పథకాలు అందించి బీసీలను అభివృద్ధి చేసిన ఘనత టిడిపికే దక్కుతుందని చెప్పారు. ఇప్పుడు సూపర్ సిక్స్ పథకాల్ల బీసీల రక్షణ చట్టం తెచ్చినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతంకు తగ్గించి, బీసీ సబ్‌ప్లాన్ నిధులను వేరే పథకాలకు మళ్లించి ఆదరణ పథకాలను పూర్తిగా రద్దు చేసిందని విమర్శించారు. బీసీలపైనా, బీసీ నాయకులపైనా అనేక అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్న బీసీల ద్రోహి జగన్ రెడ్డి అని మండిపడ్డారు. బీసీలకు అనేక నామినేటెడ్ పోస్టులు, పార్టీలో అనేక కీలక పదవులు ఇప్పించి ఎంతోమంది బీసీ నాయకులను జడ్‌పిటిసిలుగా, ఎంపిపిలుగా, సర్పంచులుగా, ఎంపిటిసిలుగా చేసి ప్రోత్సహించామని తెలిపారు. మూడుసార్లు గెలిచిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి బీసీలను ఎదగకుండా అన్ని రకాలుగా అణగాతొక్కుతున్నారని విమర్శించారు. తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు వెంకటపతి రాజు, కోట్రేష్ గౌడ్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు అమర్‌నాథ్ రెడ్డి, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి విజయ రామరెడ్డి, నీలకంత రెడ్డి, టిప్పు సుల్తాన్, రాజానంద్, బాపురం వెంకటరెడ్డి, రమేష్ గౌడ్, కురుగోడు, రాజబాబు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

'సీలింగ్ భూముల'పై విచారణ చేపట్టాలి

- ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి పాత్రపై మండిపడిన టిడిపి నాయకులు ఉమ్మి సలీం



సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మి సలీం

ప్రజాశక్తి - ఆదోని

సీలింగ్ భూముల కొనుగోలులో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని టిడిపి నాయకులు ఉమ్మి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండిగిరి పంచాయితీలో గల సర్వే నెంబర్ 66లో ఉన్న 38 ఎకరాల సీలింగ్ భూమిని ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి కుమారుడు, కుమార్తె పేరుపై రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో, పెత్తందారుల చేతుల్లో వేల ఎకరాలు ఉన్నాయని, వాటిని బడుగు, బలహీన వర్గాలకు అందించాలనే ఆశయంతో సీలింగ్ భూములను నిరు పేదలకు అందించారని తెలిపారు. నేటి ఆదోని పాలకులు ఆ భూముల వివరాలు ఆరా తీసి, ఏదో ఓ మెలికతో ఆర్డర్లు తెప్పించి, రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్ 5515/6 2010న వారసులపై సీలింగ్ భూమిని రిజిస్టర్ చేయించుకున్నారని చెప్పారు. ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబరు 29లో సుమారు 15 మంది దాకా బడుగు, బలహీన వర్గాల వారు సాగులో ఉన్నా, నేటికీ వందల అర్జీలు ఇచ్చుకున్నా అధికారులు పట్టాలు అందించలేదని తెలిపారు. ఆదోనిలో పెత్తందారులకు ఓ న్యాయం, సామాన్యులకు ఓ న్యాయం జరుగుతోందని విమర్శించారు. సీలింగ్ భూములు కొనడం, అమ్మడం నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. పాలకులుగా ఉంటూ ఇలాంటి వాటిని అరికట్టకుండా, వారి పేరుపై రిజిస్టర్ చేసుకుంటూ రూ.కోట్లకు పడగలెత్తుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం ఈ భూమి మార్కెట్ విలువ అంచనా సుమారు రూ.50 కోట్లకు పైగా ఉటుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమితో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నామని, ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసి బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసి తీరుతామని చెప్పారు. టిడిపి నాయకులు సమీర్, హుసేని, సజ్జాత్, శ్రీను పాల్గొన్నారు.

బాలికలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి : ఎంఇఒ

ప్రజాశక్తి - చిప్పగిరి

నేటి సమాజంలో బాలికలందరూ అన్ని రంగాల్లోనూ ముందుండేలా చొరవ చూపాలని ఎంఇఒ బాల నాయుడు, ప్రభుత్వ డాక్టర్ పార్వతమ్మ, సిహెచ్ఒ వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా కెజిబివి పాఠశాలలో బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, విద్యా, మంత్రిత్వ శాఖల వారు బాలికల ఉన్నత స్థితికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. బాలికలు ఎంచుకున్న ప్రతి దారిలో కూడా అడ్డంకులున్నా వాటిని అధిగమించేలా చొరవ చూపాలన్నారు. భ్రూణ హత్యలు చట్టరీత్యా నేరమని తెలిపారు. విద్య, ఆరోగ్యంపై అత్యంత శ్రద్ధ వహించాలన్నారు. కెజిబివి ఇన్‌ఛార్జి ఎస్ఒ అరుణ జ్యోతి, తిరుపాలమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ రామ్మోహన్, ఎఎన్ఎం శాంత కుమారి పాల్గొన్నారు.



చిప్పగిరి కెజిబివి బాలికలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు



ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న అధికారులు

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు బుధవారం ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ పి.ఉస్మాన్, ప్రధానోపాధ్యాయులు నాగభూషణం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంచేందుకే ప్రభుత్వం ట్యాబ్‌ల పంపిణీ చేపట్టిందని తెలిపారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 300 ట్యాబ్‌లు వచ్చాయని, వాటిని విడతలవారీగా అందజేయనున్నట్లు చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల ట్యాబ్‌ల వినియోగంపై దృష్టి పెట్టి, అప్పుడప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. వాటిని విద్యాపరంగా తప్ప వేరే ఇతరత్రా ఉపయోగించి దుర్వినియోగం చేయకుండా చూడాలని తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయులు జె.ఉస్మాన్, గుమ్మల బాబు, ఈరన్న, మహబూబ్ బాషా, రంగస్వామి పాల్గొన్నారు.

'ఇంటర్న్‌షిప్‌తో విద్యార్థుల్లో నైపుణ్యం పెంపు'

ప్రజాశక్తి - ఆదోని

డిగ్రీలో ఇంటర్న్‌షిప్‌తో విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందుతుందని టెక్ మార్క్ ట్రైనింగ్ ఇండియా, టెక్ మార్క్ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ తెలిపారు. బుధవారం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఎంటర్‌ప్రైన్యూర్‌షిప్, ఇంటర్న్‌షిప్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించేందుకు డిగ్రీతో పాటు ఏడాది ఇంటర్న్‌షిప్‌ను అమలు చేస్తున్నారన్నారు. దీర్ఘకాలిక ఇంటర్న్‌షిప్‌ను చివరి సెమిస్టర్‌లో పెట్టడం ద్వారా తరగతి గదిలో నేర్చుకున్న పాఠాలతోపాటు పరిశ్రమలో నేర్చుకున్న విజ్ఞానంతో వేగంగా ఉద్యోగాలు పొందే అవకాశముందని తెలిపారు. ప్రిన్సిపల్ మురళీ మోహన్, వైస్ ప్రిన్సిపల్ సురేష్, రంగనాథమ్, జువాలజీ అధ్యాపకులు యుగంధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మణ, విద్యార్థులు పాల్గొన్నారు.



నంద్యాల జిల్లా కలెక్టర్‌గా మాధవి లత?



ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా నూతన కలెక్టర్‌గా మాధవి లత రానున్నట్లు సమాచారం. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో మూడు సంవత్స రాలుగా జిల్లాల పని చేసిన అధికారులను ఈనెల 25లోగా బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ నిర్ణయి ంచిన విషయం తెలిసిందే. అందులో భాగంగా నంద్యాల జిల్లా కలెక్టర్గా పనిచేస్తున్న డాక్టర్ మనజీర్ జిలాని సామాన్ బదిలీ కానున్నారు. ఆయన స్థానంలో ఏలూరు జిల్లా కలెక్టర్‌గా పని చేస్తున్న మాధవిలతను నంద్యాలకు బదిలీ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఆమె గతంలో కర్నూలు ఉమ్మడి జిల్లా నంద్యాల డివిజన్ ఆర్డీవోగా పనిచేశారు.

ఐక్యతతోనే డిమాండ్లు సాధించాం

- కేక్ కట్ చేసి అంగన్వాడీల సంబరాలు
- సిఐటియు, ప్రజా సంఘాల అభినందనలు



నంద్యాల లో అభినందన సభ జరుపుకుంటున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - విలేకరులు

నంద్యాల : ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి బుధవారం నంద్యాలలోని ఎన్జీవోస్ కాలనీ వద్ద ఉన్న సిఐటియు కార్యాలయంలో కేక్ కట్ చేసి అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి డి.నిర్మల అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి యేసు రత్నం, ఏ నాగరాజు,ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం నిర్మలమ్మ, ప్రాజెక్టు కార్యదర్శి సునీత, జిల్లా సహాయ కార్యదర్శి నాగరాణి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు పట్టణ అధ్యక్షులు డి లక్ష్మణ్ కెఎండి గౌస్, కోశాధికారి వెంకట లింగం, జిల్లా సహాయ కార్యదర్శి బాల వెంకట్,తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కొరకు 42 రోజులుగా రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి సాధించుకున్న అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం మధు శేఖర్ ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. బుధవారం బేతంచెర్ల భారత్ బేకరీ సర్కిల్ నందు అంగన్వాడీ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎన్కే నాగలక్ష్మి, ఎస్ గుల్జార్బిల ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు జి శేబారాణి కేక్ కట్ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని 45 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విరోచిత పోరాటం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించి ప్రభుత్వం మెడల్వంచి డిమాండ్స్ సాధించుకున్న వీరనారీల ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అని కొనియాడారు. భవిష్యత్తులోనూ సిఐటియు ఆధ్వర్యంలో అన్ని ప్రజాసంఘాలు ఐక్యమత్యంతో పోరాడితే ఎటువంటి సమస్యలు అయినా పరిష్కారం కావడానికి వీలవుతుందని వారు అన్నారు. బేతంచర్ల లారీ మోటర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం), హమాలి వర్కర్స్ యూనియన్, ఆశ వర్కర్స్ యూనియన్, ఆటో వర్కర్స్ యూనియన్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, మున్సిపల్ కార్మికుల సంఘం, సిఐటియు అనుబంధంలో కొనసాగుతున్న అన్ని కార్మిక సంఘాలకు సహకరించిన ప్రజాసంఘాలకు రాజకీయ పార్టీలకు అంగన్వాడీల సమ్మెకు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు భాస్కర్, కలాం, మున్సిపల్ కార్మికులు పద్మావతి, మద్దమ్మ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు విధించినప్పటికీ వాటన్నింటినీ తట్టుకొని ఐక్యతతో పట్టు సడలకుండా 42 రోజులపాటు సమ్మె చేయడం వలన డిమాండ్లను సాధించామనిఏపి తఅంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ మిగతా 6వ పేజీలో...



రైతు, కార్మిక హక్కుల సాధనకై

26న ట్రాక్టర్, బైక్ ర్యాలీలు

- రైతు సంఘాలు, ట్రేడ్ యూనియన్ ఐక్యవేదిక

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 26న నంద్యాలలో జరిగే ట్రాక్టర్, బైక్ ర్యాలీలో రైతులు కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని రైతు సంఘాలు, ట్రేడ్ యూనియన్ ఐక్యవేదిక నాయకులు కోరారు. బుధవారం నంద్యాలలోని ఎన్‌జిఓ కాలనీలోని టి. నరసింహయ్య భవన్ సిఐటియు కార్యాలయంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి. రమేష్ కుమార్, ఏ. రాజశేఖర్, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. ఏసు రత్నం, ఏ. నాగరాజులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రములోని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచకుండా రైతులను కార్మికులను వివిధ వర్గాల ప్రజలను మోసగిస్తోందన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక, రవాణా, ఖనిజ, సకల సంపదలను అంబానీ, అదానీ వంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతోందని, అందుకు అడ్డుగా ఉన్న చట్టాలను అడ్డగోలుగా మారు స్తోందని, ప్రశ్నించిన వారిపైన కేసులు, వేధింపులు సాగిస్తోందని విమర్శిం చారు. ప్రజాతంత్ర హక్కులను, రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని ఆవేదన చెందారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూందని,మోడీ పాలనలో ఆదానీ, అంబానీ లు ప్రపంచ కుబేరుల జాబితాలో చేరగా, పేద రైతులు, వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు అప్పులపాలై ఈ పదేండ్లలో సుమారు 1 లక్షా 50వేల మంది బలవన్మరణానికి పాల్పడ్డారని వారు తెలిపారు. బిజెపి రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 20 శాతం రైతులు,వివిధ పీడీత వర్గాల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. ఈ విధానాలను నిరసిస్తూ జనవరి 26 రిపబ్లిక్ డే రోజున దేశవ్యాప్తంగా ట్రాక్టర్ బైక్ ర్యాలీలు మిగతా 6వ పేజీలో...

పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - నంద్యాల

ఉద్యోగులు,ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్.జాకీర్ హుస్సేన్, జిల్లా అధ్యక్షుడు పివి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్ డిమాండ్ చేశారు. బుధవారం నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాస సెంటర్ నుంచి తాలూకా కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన పిఆర్సి ఇస్తానని, క్రమం తప్పకుండా డిఎలు ఇస్తానని, సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేస్తానని, అనేక హామీలు ఇచ్చారని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ఉద్యోగులు దాచుకున్న వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బాకీ పడిందన్నారు. ఆర్థిక బాకీలను వెంటనే విడుదల చేయాలని ఇప్పటికే ప్రజా ప్రతినిధులకులకు మెమోరాండంలు ఇవ్వడం జరిగిందని, రాష్ట్రంలో అన్ని తాలూకా కేంద్రాల్లో సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో ధర్నాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎటువంటి హామీ రాని కారణంగా నేడు యుటిఎఫ్ రెండవ దశ పోరాటంలో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట కౌన్సిలర్ ఏకె సుజాతా, జిల్లా కార్యదర్శి షమేం బాను, నరసింహా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న నేతలు

నియోజకవర్గ స్థాయి

ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీలు ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి



క్రీడల కార్యక్రమానికి వస్తున్న ఎంపి, ఎమ్మెల్యే తదితరులు



మాట్లాడుతున్న డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆడుదాం-ఆంధ్రా నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి బుధవారం ప్రారంభించారు. క్రీడా జ్యోతిని వెలిగించి క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను ప్రారంభిచారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడారు. అనంతరం సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ క్రీడలకు రూ.120 కోట్లు కేటాయించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఆడుదాం ఆంధ్రా క్రీడలను గ్రామస్థాయి నుండి నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాప్ అధికారులు, నియోజకవర్గ స్థాయి క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆడదాం ఆంధ్ర క్రీడలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపీడీవో శివరామయ్య ఆధ్వర్యంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా కాటసాని రామిరెడ్డి మాట్లాడారు. నియోజకవర్గంలోని క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఎంపిక కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో ఖలీల్, వైసిపి జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైసిపి కొలిమిగుండ్ల మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని శాసనసభ్యులు గంగుల నాని అన్నారు. వైపిపిఎం క్రీడా ప్రాంగణంలో తాలూకాస్థాయి క్రీడా పోటీలను ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, శాసనసభ్యులు గంగుల నాని, రాష్ట్ర జల వనరుల శాఖ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డిలు క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ లు హరినాధరావు, రవీంద్ర ప్రసాద్, ఎంపీడీవో మహబూబ్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ప్రధానోపాధ్యాయులు వీరరాఘవయ్య, పీఈటీలు, క్రీడాకారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. **డోన్ :** నియోజకవర్గ స్థాయి పోటీలను డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులు, మిగతా 6వ పేజీలో...



క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



విద్యార్థినులకు ట్యాబులు పంపిణీ చేస్తున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

విద్యలో విప్లవాత్మక మార్పులు

- శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

విద్యలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డిదేనని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి అన్నారు. బుధవారం నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. అనంతరం జగనన్న గోరు ముద్ద మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు స్కూల్‌లో కూర్చోవాలంటే సరైన సౌకర్యాలు లేక పిల్లలు ఇబ్బందులు పడుతుంటే కళ్ళారా చూసిన సీఎం జగన్మోహన్ రెడ్డి నేడు ప్రభుత్వం స్కూళ్ల రూపురేఖలు మార్చి, కార్పొరేట్‌కు ధీటుగా ఇంగ్లీష్ మీడియం స్కూల్‌గా తీర్చిదిద్దారని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో స్థానిక మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో బుధవారం జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మిషన్ పింక్ హెల్త్ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నెరవాటి అరుణకుమారి, డాక్టర్ సుసుమ, డాక్టర్ శైలజల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో శిల్పా మహిళా సహకార్ చైర్ పర్సన్ నాగిని రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ రాష్ట్ర అధ్యక్షుల ఫోరం చైర్మన్ డాక్టర్ జి రవికృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారతపై నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం రూపొందించిన వీడియోను డాక్టర్ రవి కృష్ణ ఆవిష్కరించారు. బాలికలు, యువతుల కోసం నంద్యాల మిషన్ పింక్ హెల్త్ వాట్సాప్ హెల్ప్ లైన్‌ను నాగిని రెడ్డి ఆవిష్కరించారు. డాక్టర్ అరుణకుమారి మాట్లాడుతూ వాట్సాప్ హెల్ప్ లైన్ ద్వారా బాలికలు, యువతుల ఆరోగ్య సంబంధ సందేహా లకు మహిళా వైద్యులు సమాధానాలు ఇస్తారని తెలిపారు. నాగిని రెడ్డి మాట్లా డుతూ మహిళలు అన్ని రంగాలలో ఈరోజు ముందంజ వేస్తున్నారని, విజయాలు సాధిస్తున్నారని, తల్లిదండ్రులు బాలికలను వారు ఎంచుకున్న రంగంలో రాణించేలాగా ప్రోత్సహించాలని కోరారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దేశంలో వైద్య, ఆరోగ్య రంగంలో వివిధ స్పెషాలిటీ మహిళా వైద్యుల ప్రాధాన్యత పెరుగుతున్నదని, నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం, మిషన్ పింక్ హెల్త్ విభాగం సామాజిక సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటున్నారని అభినందించారు. కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షురాలు డాక్టర్ వసుధ, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్లు, ఉద్యోగులు, బాలికలు పాల్గొన్నారు.



ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ యువ వాట్సప్ హెల్ప్ లైన్ ఆవిష్కరణ

బాల అకాడమీపాఠశాలలో ... నంద్యాల జిల్లాలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో బుధవారం జాతీయ బాలికల దినోత్సవమును నిర్వహించారు. ముఖ్య అతిథులు పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత పాల్గొని మాట్లాడారు. భారతీయ సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటారన్నారు. విబాలికల సంరక్షణకు సంబంధించిన అనేక విషయాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



బాల అకాడమీపాఠశాలలో ...



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్

వైసిపి, బిజెపి పాలనంతా మోసం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్

ప్రజాశక్తి - నందికొట్కూరు

రాష్ట్రంలో వైసిపి, దేశంలో బిజెపి పాలనలో అంతా దగా, మోసం, వంచన అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్ఎస్ ఫంక్షన్ హాల్ నందు నందికొట్కూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జిల్లా ఎస్సీ సెల్ మిద్దెల నాగలింగం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ హాజరై మాట్లాడారు. ఎపిసిసి అధ్యక్షురాలు షర్మిల ఈ నెల 29న ఉమ్మడి నంద్యాల, కర్నూలు జిల్లాల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు. జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత సంక్షేమం పడకేసిందని, ప్రజలకు లక్ష కోట్లను నేరుగా వారి అకౌంట్లోకి జమ చేస్తామని పైకి చెబుతున్నా నిజానికి బడుగు బలహీన వర్గాల సంక్షేమం అటకెక్కిందన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అశోక్ రత్నం, నియోజకవర్గం కో ఆర్డినేషన్ సభ్యులు పబ్బతి శ్రీరామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న గౌడ్, కో ఆర్డినేషన్ సభ్యులు షేక్ ఇంతియాజ్ బాషా, పట్టణ అధ్యక్షులు సిదిక్ మియా, నందికొట్కూరు మండల అధ్యక్షులు అబ్దుల్లా, మిడ్తూరు మండల అధ్యక్షులు రమేష్ బాబు, జిల్లా కార్యదర్శులు అశోక్, యేసు రత్నం, సురేష్, రవి, లక్ష్మన్న తదిరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ కాలువల నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - నందికొట్కూర్ టౌన్

నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ డ్రెయినేజీ కాలువల నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప-గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఆర్థర్ సహకారంతో రూ.20 లక్షల నిధులతో డ్రైనేజ్ కాలువల నిర్మాణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అబ్దుల్ రహిమాన్, 2వ వార్డ్ ఇంచార్జి ముజీబ్, హాజీ బాబు, రియాజ్, శ్రీశైలం బాబు, రాజు, జావీద్, మన్సూర్, వైసిపి సోషల్ మీడియా కో-కన్వీనర్ పసుల శ్రీనివాసులు నాయుడు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

వైసీపీ పాలనలో పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎస్వి చైతన్య స్కూల్ ఏరియా, ఆంజనేయ స్వామి దేవస్థానం ఏరియా, కూరగాయల మార్కెట్, పొట్టి శ్రీరాములు సర్కిలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, బనగానపల్లె మండల కన్వీనర్ సన్నాల జనార్దన్ రెడ్డి, ఎంపీడీవో శివరామయ్య, ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు సుబ్బలక్ష్మమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గరుడ దీవెనమ్మ పట్టణ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, గ్రామపంచాయతీ ఈవో ఖలీల్, వైసిపి నాయకులు డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, కష్టారెడ్డి, కొప్పర్ల శేఖర్ రెడ్డి, సత్యం రెడ్డి, ఎస్వి చైతన్య రామ సుబ్బారెడ్డి, గౌండ కంబగిరి, బాలు, కిషోర్, సూరి తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బుక్లెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

వైసిపి ప్రభుత్వంలో అక్కచెల్లెమ్మలకు అన్యాయం : బిసి

ప్రజాశక్తి - బనగానపల్లె

నా అక్కాలు, నా చెల్లెమ్మలు అంటూ చెబుతున్న సిఎం జగన్ మహిళలకు అన్యాయం చేశారని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి విమర్శిం చారు. బుధవారం మండలంలోని యర్రగుడి, గోవిందిన్నె గ్రామాలలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన బీసీ జనార్దన్ రెడ్డికి ఎర్రగుడి గ్రామ సర్పంచ్ దోనపాటి వరలక్ష్మి ,టీడీపీ నాయకులు దోనపాటి భాస్కర్ రెడ్డిల ఆధ్వర్యంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చేది ఆసరా కాదని టోకరా అని విమర్శించారు. డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటిమంది మహిళలు ఒక్కొక్కరు రూ. 20 వేలు లబ్ధిపొందారని తెలిపారు. టిడిపి పాలనలో రాష్ట్రంలో కోటీ 14 లక్షలమంది డ్వాక్రా మహిళలుంటే, జగన్ రెడ్డి పాలనలో 79 లక్షలకే కుదించారని విమర్శించారు. యర్రగుడి, గోవిందిన్నె గ్రామాలు టిడిపి పాలనలో లక్షల అభివృద్ధి జరిగిందని, వైసీపీ ప్రభుత్వం వచ్చాక గ్రామంలో ఒక్క అభివృద్ధి జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంబాల రామకృష్ణారెడ్డి టిడిపి నాయకులు చల్లా మద్దిలేటి, హుసేనాపురం జాంగిర్, జనసేన నాయకులు భాస్కర్, టిడిపి, జనసేన నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్న యువకులు

30 కుటుంబాలు టిడిపిలో చేరిక

పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన 30 కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. బుధవారం పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన 30 కుటుంబాలకు చెందిన యువకులు అంబాపురం ధనుజయ యాదవ్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా యువకులు టీడీపీలో చేరుతున్నట్లు తెలిపారు.



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

శ్రీశైలంలో అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైలం దేవస్థానంలో రూ.3.98 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే శిల్పాచక్రపాణి రెడ్డి బుధవారం ప్రారంభించారు. క్షేత్ర పరిధిలోని రైల్వే అతిధి గృహం వద్ద ఏర్పాటు చేసిన ఆర్‌సిసి ఓవర్ హెడ్ ట్యాంక్, కొత్త పేటలో ఫేస్-1, 2లలో మొత్తం 12 చోట్ల వేసిన సిసి రోడ్లు, ముదిరాజ్ సత్రం నుండి మల్లికార్జున సత్రం జంక్షన్ వరకు వేసిన సిసి రోడ్డు, నందిని కేతనం వద్ద నిర్మించి ఆర్‌సిసి ఓవర్ హెడ్ ట్యాంక్, గంగా గౌరీ సదన్లు ఏర్పాటు చేసిన గదిని, 380 కెవి డీజల్ జనరేటర్ తదితర వాటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణాధికారి పెద్దిరాజు, ఎసిహెచ్ జి.వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రామకృష్ణ, మురళీధర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కౌలు రైతు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆత్మకూర్

పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ అధ్యక్షతన ఎపి కౌలు రైతు సంఘం క్యాలెండర్‌ను టిడిపి శ్రీశైలం నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో సిఎం జగన్మోహన్ రెడ్డి వచ్చాక కౌలు రైతులకు భూ యజమానితో అగ్రిమెంట్ ఉంటేనే సిసిఆర్సి కార్డులు ఇస్తామని ఒక చట్టాన్ని తీసుకువచ్చారన్నారు. ఈ చట్టం ప్రకారం భూ యజమానులు అగ్రిమెంటుకు అంగీకరించక కౌలు రైతులకు కార్డులు అందక ప్రభుత్వ పథకాలు అందక కౌలు రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం కౌలు రైతు సంఘం పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి నరసింహ నాయక్, రైతు సంఘం మండల అధ్యక్షులు మా భాష, కార్యదర్శి వీరన్న, సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు ఏ.రణధీర్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, రైతు సంఘం నాయకులు

సంత మార్కెట్ ప్రజలకు అంకితం

- ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నియోజకవర్గంలోని దొర్నిపాడు గ్రామంలో నాబార్డు నిధులు, గ్రామపంచాయతీ నిధులు రూ.25 లక్షలతో ఏర్పాటుచేసిన సంత మార్కెట్‌ను ఎంపి పోచా బ్రహ్మానంద రెడ్డి, ఆంధ్రప్రదేశ్ జలవనరుల సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి నాబార్డు సంస్థ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పంచాయతీ, నాబార్డు నిధులతో నిర్మించిన సంత మార్కెట్‌ను ప్రజలకు అంకితం చేస్తున్నామన్నారు. అనంతరం నాబార్డ్ డీజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎంపీ, సాగునీటి సలహాదారుల కోరిక మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నాబార్డ్ నిధులతో సంత మార్కెట్ల ఏర్పాటుతో పాటు ట్రైబల్స్ కొరకు తేనెటీగల పెంపకం కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆళ్లగడ్డలోని శిల్ప కళాకారులకు నాబార్డ్ నిధులతో సంస్థ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అమర్నాథ్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ నాగేశ్వరావు యాదవ్, జెడ్పిటిసి శకుంతల రెడ్డి, ఎంపీడీవో సుబ్బారెడ్డి, తాహసిల్దార్ జయప్రసాద్, ఈవోపీఆర్డి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి నాగార్జున, ఎంపీటీసి లక్ష్మీదేవి, పరమే శ్వరి ఎడ్యుకేషన్ సొసైటీ నిర్వాహకులు మోహన్ రాజు, వైసిపి నాయకులు, ప్రముఖ కాంట్రాక్టర్ కొండాపురం శివరామిరెడ్డి, మోహన్ నాయుడు, క్రిష్టి పాడు సర్పంచ్ శివరామిరెడ్డి, బుర్రారెడ్డిపల్లి ఉపసర్పంచి బాలసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



శిలా ఫలకం ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మత్సకారులకు అండగా ఉండి అన్నీ విధాలుగా ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని కొండపేటలో రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన చేపల విక్రయ మార్కెట్ భవన సముదాయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో చేపల విక్రయ భవన కేంద్రం లేక మత్యకారులు అనేక ఇబ్బం దులు ఎదుర్కొనే వారని నేటితో ఆ సమస్య తీరడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మత్సకారులకు 50 ఏళ్లకే పింఛను, చేపల వేటకు వెళ్ళినప్పుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన, వారు నష్టపోయిన వారికి ఇన్సూరెన్స్ వంటి తదతర పథకాలను ప్రవేశపెట్టి అన్ని విధాల అండగా ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకుడు కాటసాని ఓబుల్ రెడ్డి, షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్,ఎంపీడీవో శివరామయ్య, జెడ్పిటిసి సుబ్బలక్ష్మమ్మ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గరుడ దీవెనమ్మ, పట్టణ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ,గ్రామపంచాయతీ ఈవో ఖలీల్, పంచాయతీరాజ్ ఏఈ మహేష్, భానుముక్కల సహకార పరపతి సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, ఎంపిటిసిలు తాహెర్,ఖాతున్ బీ, వెంకటసుబ్బయ్య, వార్డ్ మెంబర్ సురేష్, వైసీపీ నాయకులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్, ఈసారి ఎల్లయ్య, కిషోర్,గౌండ కంబగిరి, బాలు, సచివాలయ ఫిషరీస్ అసిస్టెంట్ శిరోమణి,మత్స్య సహకార సొసైటీ సంఘం అధ్యక్షుడు గోపాల్, సెక్రటరీ నాగేంద్రుడు, వైస్ ప్రెసిడెంట్ శివ శంకరయ్య సభ్యులు దుబ్బ పుల్లయ్య, లింగమూర్తి, పుల్లన్న, చిన్న గురప్ప ,లావు రామాంజనేయులు ,మధు, రామ కిట్టు, చిన్న సుబ్బన్న ,మద్దిలేటి ఆంజనేయులు, మద్దిలేటి, మద్దయ్య,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చేపల మార్కెట్టును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ

నాటుసారా నిర్మూలనకు ప్రత్యేక దృష్టి

- అడిషనల్ ఎస్పీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో నాటు సారా ప్రభావిత ప్రాంతాలను గుర్తించి నాటుసార నిర్మూ లనకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ జి వెంకట రాముడు స్పెషల్ ఇన్ఫోర్స్మెంట్ బ్రాంచ్ అధికారులను ఆదేశించారు. జిల్లాకు కొత్తగా బదిలీపై వచ్చిన సెబీ అదికారులతో బుధవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ సాదారణ ఎన్నికల నేపధ్యంలో జిల్లాలో ఆయా స్టేషన్ల పరిధిలో కొత్తగా నాటు సారా ప్రభావిత ప్రాంతాలను గుర్తించి పూర్తిగా నాటు సారా నిర్మూలనకు కృషి చెయ్యాలని, అందుకొరకు అవగాహన కార్యక్రమాలను, పరివర్తన 2.O కార్యక్రమాలను చేప ట్టాలని ఆదేశించారు. నాటు సారా తయారీ,రవాణా,అమ్మకందారులపై ప్రత్యక నిఘా ఉంచి వారి ప్రవర్తనలో మార్పు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా జిల్లాలో ఇతర ప్రాంతాల నుండి వచ్చే అక్రమ మద్యం, అక్రమంగా జిల్లాలో మద్యం అమ్మకందారులపై నిఘా ఉంచాలని ఇందుకు ఇతర శాఖలతో సత్ సంబందాలు కల్గి ఉండి సమన్వయంతో అక్రమ మద్యం పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు.

నియోజకవర్గ స్థాయి ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీలు ప్రారంభం

5వ పేజీ తరువాయి..

మహిళల కబడ్డీ జట్టు ఆటల పోటీలను జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్లో విజయ వంతంగా ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి,తహశీల్దార్ విద్యా సాగర్, ఎంపిడిఓ శ్రీనివాసులు,ఎంఇఓ ప్రభాకర్,ఎంపిపి రేగటి రాజ శేఖర్ రెడ్డి,జడ్పిటిసి బద్దల రాజకుమార్,వైస్ ఎంపీపీ ఎర్రిస్వామి,కౌన్సిలర్ మేకల విమల,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు వైయస్సార్ రఫీ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెంపల్లి రామ చంద్రుడు, వ్యాయమ ఉపాధ్యాయులు,మునిసిపల్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. **కొలిమిగుండ్ల :** మండలంలోని చింతల యపల్లె గ్రామానికి చెందిన క్రికెట్ టీం తాలూకా స్థాయిలో ఫైనల్‌కు చేరింది. ఈ సందర్భంగా క్రీడాకారులను బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, అంబటి చంద్రమోహన్ రెడ్డి క్రీడాకారులను అభినందించారు.



నంద్యాల అభివృద్ధికి శ్రమిస్తాం

- ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతామని, శ్రమిస్తామని నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని 42వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక వార్డులో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలకు రూ.20 లక్షల రూపాయలను నిధులను కేటాయించడం జరిగింది. ఇందులో భాగంగా పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును స్థానిక కౌన్సిలర్ శిరీష వార్డు ఇంచార్జ్ కిరణ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీ సా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నంద్యాల అభివద్ధి కొరకు తాము అహర్నిశలు కృషి చేస్తామని శ్రమిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నంద్యాల నియోజకవర్గంలో రూ.14 కోట్ల 40 లక్షల రూపాయల నిధులను కేటాయించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. అలాగే నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో 8 కోట్ల 40 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలు , కల్వర్టులు తదితర మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. అలాగే నంద్యాల జిల్లా ఏర్పడిన తర్వాత మెడికల్ కళాశాల, హాస్పిటల్ అభివృద్ధి, బాలికల జూనియర్ కళాశాల, ఐటిఐ కళాశాల, ఏపీ మోడల్ స్కూల్, అర్బన్ సెంటర్లు, పార్కులు, అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని, సీ.ఎం జగన్ మోహన్ రెడ్డికి, నంద్యాల నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ బిపి మధుసూదన్ రెడ్డి, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చిమ్మ నాగన్న, కౌన్సిలర్స్ శాదిక్ బాష, లక్ష్మీ నారాయణ, మేదర లక్ష్మీదేవి, శివ, తిరుపాలు కుమ్మరి రాముడు, ఓబుళపతి, సల్మాన్ రాజు,వార్డు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



గజమాలతో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న వార్డు కౌన్సిలర్ ప్రజలు

అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు

- ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిశోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన ప్రతి హామీలను తూచా తప్పకుండా నెరవేర్చారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. అక్కాచెల్లెమ్మల ఆశయా లను ఆకాంక్షలను నమ్మకాన్ని నిలబెట్టుకున్నారన్నారు. బుధవారం నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలంలోని స్వయం సహాయక సంఘాలకు ఆసరా 4వ విడతలో రూ.5కోట్ల64లక్షల41వేల రూపాయల నగదును వారి ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండల అక్క చెల్లెమ్మల తరపున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆసరా నాలుగో విడత మెగా చెక్కును లబ్ధిదారులకు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మార్క్ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, ప్రహ్లాద రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిపి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు శకుంతలమ్మ, ఎంపీపీ ఆర్థర్ సైమన్, ఎంపీటీసీలు బోరం భారతి, మహేశ్వరమ్మ, సర్పంచులు గడ్డం రత్నమ్మ, కోటిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జెట్టి గోకారి, వైసీపీ నాయకులు బెక్కం నాగేశ్వరరెడ్డి, భాస్కర్ రెడ్డి, నాగేశ్వరరెడ్డి, గోస్పాడు మండల వైసీపీ నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మార్క్ ఫెడ్ చైర్మన్

విఒఎల సమస్యలు పరిష్కరించాలి

- 30, 31న జరిగే వంటావార్పు : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విఒఎల సమస్యల పరిష్కానికి చొరవ చూపాలని విఒఎల యూనియన్ నాయకులు, సిఐటియు నాయకులు డిఆర్‌డిఎ పిడిని కోరారు. విఒఎల 3 సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దుచేయాలని, హెచ్‌ఆర్ పాలసి అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, విఒఎల మెర్జ్ ఆపాలని, అన్నిరకాల బకాయిలు చెల్లించాలని కోరుతూ సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి యేసురత్నం, ఏ నాగరాజు, జిల్లా కార్యదర్శులు బాల వెంకట్, లక్ష్మణ్, విఒఎ యూనియన్ నంద్యాల జిల్లా కార్యదర్శి తిరుపతయ్య, అధ్యక్షులు సోమన్నలతోపాటు జిల్లా నాయకులు శంకరయ్య, భాస్కర్‌లతో కూడిన ప్రతినిధి బృందం పిడి శ్రీధర్ రెడ్డిని బుధవారం కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు విఒఎల సమస్యలను పిడి దృష్టికి తెచ్చారు. సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30, 31న విజయవాడలో జరిగే వంటావార్పు కార్య క్రమానికి నంద్యాల జిల్లాలోని విఒఎలు ఐక్యంగా కలిసి రావాలని కోరారు.



డి ఆర్ డి ఏ పిడికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అత్యుత్తమ సేవలకు బహుమతులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఆళ్లగడ్డ పోస్ట్ ఆఫీస్‌లో ఇన్స్పెక్టర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి అధ్యక్షతన 2022- 23వ సంవత్సరానికి గాను పోస్ట్ ఆఫీస్‌లో అత్యుత్తమ సేవలకు గాను బహుమతి ప్రధానోత్సవం జరిగి ంది. ఈ సందర్భంగా నంద్యాల పోస్టల్ సూపరిండెంట్ శ్రీనివాసరావు మాట్లా డుతూ ఆళ్లగడ్డ సబ్ డివిజన్‌లోని ఉద్యోగులందరికీ ఈ ఆర్థిక సంవత్సరం ఈ రెండు నెలల కాలంలో చేయాల్సిన అకౌంట్లు, ఆర్పిసిఐ గురించి దిశ నిర్దేశం చేశారు. అనంతరం ఏఎస్పీ పార్వతి మాట్లాడుతూ ఆళ్లగడ్డ రీజియన్ మొదటి స్థానానికి వచ్చేటట్లు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర రావు, నరసింహయ్య, జగదీశ్వర్ రెడ్డి, గీత సునీత, నరసింహులు, వాసు దేవయ్య, బాలన్న, శశిధర్, భాస్కర్ తదితరులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్లు, బీపీఎంలు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



డార్క్ పార్టన్స్‌తో అప్రమత్తం

ప్రజాశక్తి - పాణ్యం

వినియోగదారులను డార్క్ పార్టన్స్ మోసపుచ్చుతూ గందరగోళానికి గురిచేస్తున్నాయని హైదరాబాద్ బ్రేయిలో విజన్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ రిసోర్స్ పర్సన్ పవన్ కుమార్ అన్నారు. మండలంలోని శాంతి రామ్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సిఎస్ ఈ విభాగం ఆధ్వర్యంలో డార్క్ పార్టన్స్ అంశంపై రెండు రోజుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులను డార్క్ పార్టన్స్ గందరగోళానికి గురిచేసి మోసపుచ్చుతుందన్నారు. వినియోగదారులు ఎంపిక చేసుకొని చర్యలను ప్రోత్సహించడానికి ఇంటర్నెట్ అధునాతన డిజైన్లు సూచిస్తాయని, డిజైన్లు వినియోగదారులను తప్పుదారి పట్టిస్తాయన్నారు. వెబ్సైట్ మొబైల్ అప్లికేషన్లలో సహ వివిధ డిజిటల్ ఇంటర్నెట్ నెట్‌లో కని పిస్తాయన్నారు. ఈ డార్క్ పార్టన్లను అరికట్టే పద్ధతులను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షర్మిల దేవి, హెచ్‌ఒడి డాక్టర్ ఫరూక్, అధ్యాపకులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న పవన్ కుమార్



వేగంగా కులగణన సర్వే

- మున్సిపల్ కమిషనర్ సి. రవిచంద్ర రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టర్

నంద్యాల పట్టణంలో కుల గణన, జనాభా సర్వే వేగంగా జరుగు తోందని మున్సిపల్ కమిషనర్ సి. రవి చంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ సి రవిచంద్ర రెడ్డి ప్రజాశక్తితో మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ఇప్పటివరకు 54.33 శాతం కులగణ జనాభా సర్వే పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈనెల 208వ తేదీలోగా సర్వే వంద శాతం పూర్తి చేస్తామ న్నారు. పట్టణంలోని సచివాలయాలలో ఉన్న సెక్రటరీలు క్లస్టర్ల ద్వారా కుల గణన సర్వేను వేగవంతం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణంలో 42 వార్డులు ఉన్నాయని వాటిలో 961 వాలంటీర్లు, 381 మంది సెక్రటరీలు ఈ సర్వేలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. నడిగడ్డ జగజ్జనని ఎన్జీవోస్ కాలనీలలో కుల గణన జనాభా సర్వే స్తబ్దతగా నడుస్తుందని, రామనాథ్ నగర్, నందమూరి నగర్‌లో 65 శాతంసర్వే పూర్తయినట్లు ఆయన వెల్లడించారు.

అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం

- పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - రుద్రవరం

అడవి పందుల దాడిలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగరాజు బీట్ ఆఫీసర్ సురేంద్ర గౌడ్, వ్యవసాయ అసిస్టెంట్ ఫణీంద్ర పరిశీలించారు. బుధవారం సెక్షన్ ఆఫీసర్ నాగరాజు మాట్లాడుతూ రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు ఆదేశాల మేరకు దెబ్బతిన్న పంటను పరిశీలిం చామన్నారు. రుద్రవరం గ్రామానికి చెందిన బోయ ఫకీరయ్య అనే రైతు వెలగలపల్లె గ్రామ పొలిమేరలో ఉన్న 2 ఎకరాల పొలములో మొక్కజొన్న పంట సాగు చేశారన్నారు. ఈ పంటను అడవి పందులు దాడి చేసి దాదాపు 0.70, ఎకరాలలో పంటను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. అడవి పందుల దాడిలో దెబ్బతిన్న పంట వివరాలను నివేదికగా తయారుచేసి ఫారెస్ట్ ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు.



అడవి పందుల దాడిలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు

రైతు, కార్మిక హక్కుల సాధనకై 26న ట్రాక్టర్, బైక్ ర్యాలీలు



5వ పేజీ తరువాయి..జరపాలని సంయుక్త కిసాన్ మోర్చ, కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు నిచ్చాయని నంద్యాల జిల్లా కేంద్రంలో జరుగు ట్రాక్టరు, బైక్ ర్యాలీలో ప్రజలందరూ పాల్గొనాలని వారు కోరారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు అన్ని పంటలకు సి 2 ప్లస్ మద్దతు ధరపై పార్లమెంటులో చట్టం తేవాలన్నారు. కేరళ విధానాన్ని ఏపీలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల రుణాలు మాఫీ రుణ ఉపశమన చట్టం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేసి కనీసం వేతనం రూ.26000 అమలు చేయాలన్నారు. చిన్నకారు రైతులకు నెలకు రూ.10000 పెన్షన్ ఇవ్వాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టం చేయాలని, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ నిలుపుదల చేసి కడప ఉక్కు నిర్మించాలని డిమాండ్ చేశారు. కరువు తుఫాన్ నష్టపరిహారాలను ఇన్పుట్ సబ్సిడీలను వెంటనే విడుదల చేయాలని అన్ని రకాల పంటలకు పంటల వర్తింపచేయాలని, సాగులో ఉన్న కౌలు రైతులకే నష్టపరిహారాలు బీమా సౌకర్యం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్, సిఐటియు నంద్యాల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి లక్ష్మణ్, కెఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి : నంద్యాలలోని నూనె పల్లె ఓవర్ బ్రిడ్జి నుండి పద్మావతి నగర్ వరకు జరుగు ట్రాక్టర్, బైక్ ర్యాలీలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి రామచంద్రుడు కోరారు. చాగలమర్రిలో ఆయన మాట్లాడారు.



నంద్యాల రూరల్ : రైతు, వ్యవసాయ కూలీలు, కార్మికుల పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న నంద్యాల పట్టణ కేంద్రంలో ట్రాక్టర్స్ ర్యాలీ జరుగుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్య దర్శి సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం గోస్పాడు మండలంలోని స్థానిక ఎమ్మార్వో ఆఫీసు పరిధిలో జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ మరియు మండల అధ్యక్ష, కార్యదర్శులు కరిముల్లా, చెన్నయ్యలు మాట్లాడారు. కేంద్ర బడ్జెట్లో ఉపాధికి నిధులు పెంచాలని, కార్మికులకు నష్టం కల్పిస్తున్న నాలుగు లేబర్ కోడ్ల రద్దు తదితర సమస్యలపై ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి శేబారానికి, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్యకు కేకు తినిపిస్తున్న అంగన్వాడి కార్యకర్తలు



విలేకరుల సమాజంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ఐక్యతతోనే డిమాండ్లు సాధించాం

5వ పేజీ తరువాయి.. యూనియన్ జిల్లా నాయకురాలు ఈ.హరిత, కొత్తపల్లి నాయకురాలు నాగమణి, శ్రీదేవి, రమణమ్మ అన్నారు. బుధవారం కొత్తపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మెకు సహకరించిన ప్రజాసంఘాలకు, వామపక్ష, ప్రతిపక్ష పార్టీల నాయకులదరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని, లేని పక్షంలో వాగ్దానాల అమలు కోసం భవిష్యత్తు లో మరో పోరాటాన్ని చేయడానికి కూడా అంగన్వాడీలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీలు వసంత, నాగమణి, రమణమ్మ, రాజమ్మ, మరియమ్మ, లక్ష్మీదేవి, సునీత, అంకమ్మ, రమాదేవి, లలిత పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు అభినందనలు : సిపిఎం

ఆత్మకూర్ : గత 42 రోజులుగా మొక్కవోని పట్టుదలతో సమ్మె చేపట్టి డిమాండ్లు సాధించుకున్న అంగన్వాడీలకు సిపిఎం పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్ నాయకులు, డి.రామ్ నాయక్, ఏ.సురేంద్ర, ఎస్.స్వాములు, షైక్ ఇస్మాయిల్, సద్దాం హుసేన్‌లు బుధవారం అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మెకు సంఘీభావం ప్రకటించిన ప్రజా సంఘాలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వం జీతాలు పెంచడానికి అంగీకరించి అంగన్‌వాడీ సంఘాలతో ఒప్పందం చేయడం హర్షణీయమన్నారు. అంగీకరించిన అంశాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎటువంటి కక్షసాధింపులకు పాల్పడకుండా ఉద్యోగుల హక్కులను గౌరవించాలని కోరారు.



కొత్తపల్లి : కేక్ కట్ చేస్తున్న అంగన్వాడీలు